గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 24-12-2021**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2021-12-24 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2021-12-25 | 2021-12-26 | 2021-12-27 | 2021-12-28 | 2021-12-29 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 0.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 28.9 | 29.1 | 29.1 | 29.2 | 29.2 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 14.9 | 14.9 | 14.8 | 15.2 | 14.5 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 90 | 90 | 93 | 91 | 94 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 50 | 50 | 47 | 55 | 54 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 2.0 | 2.0 | 2.0 | 2.0 | 2.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 70 | 70 | 70 | 70 | 70 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 4 | 5 | 4 | 6 | 5 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో పొడి వాతావరణం నెలకొని వుండి గరిష్ఠ ఉష్ణోగ్రత 29-30 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 14-15 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుత వాతావరణం వరిలో అగ్గి తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా ట్రైసైక్లాజోల్ @ 0.6 గ్రా./లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

మొక్కజొన్న విత్తుకొనే రైతులు కిలో విత్తనానికి 3 గ్రా. థైరామ్ (లేదా) కాప్టాన్ 3 గ్రా. కలిపి విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం వేరుశనగ విత్తుకొనే రైతులు ధరణి, నారాయణి, కె-6, కె-7, కె-8, కదిరి అమరావతి, భీమ, TCGS-1157, TCGS-1073 వంటి రకాలను ఎన్నుకొని ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్. 2 మి.లీ. + 4 మి.లీ. నీరు కిలో విత్తనానికి చొ.న. విత్తనశుద్ధి చేసి ఆ తరువాత టేబుకోనజోల్ 1 గ్రా. కిలో విత్తనానికి చొ.న. కలిపి ఎకరానికి 60-70 కిలోల విత్తనం చొ.న వాడి, చ. మీ. కు 44 మొక్కలు ఉండేలా చూడాలి. • 15-20 రోజుల వేరుశనగ పంటలో రసం పీల్చు పురుగులు ఆశించి కాండం కుళ్ళు తెగులును వ్యాపింపజేసే అవకాశం వుంది. నివారణగా అంతర్వాహిక కీటక నాశినులైన మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. (లేక) ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ./లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం చెరువు ఆయకట్టు క్రింద డ్రమ్ సీడర్ ద్వారా వరి నాట్లు వేయడానికి అనువైన సమయం. • ప్రస్తుతం కనిష్ఠ ఉష్ణోగ్రతలు తగ్గుతున్నందున వరిలో అగ్గి తెగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా బీమ్ 0.6 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుతం వరిలో జింకు ధాతు లోపం కనిపించే అవకాశం వుంది. నివారణకు 2 గ్రా. జింకు సల్ఫేట్ మరియు 10 గ్రా. యూరియా/లీటరు నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| కంది | • ప్రస్తుతం కందిలో మరుకా మచ్చల పురుగు ఆశించి గూళ్ళు ఏర్పరచి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా థయోడికార్బ్ 1 గ్రా. (లేక) స్పైనోసాడ్ 0.3 మి.లీ. / లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |
| ఫింగర్ మిల్లెట్ | ప్రస్తుత వాతావరణం రాగిలో అగ్గి తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా ట్రైసైక్లాజోల్ @ 0.6 గ్రా./లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |
| నువ్వులు | ప్రస్తుతం నువ్వులు వేసుకోవడానికి సిద్ధపడుతున్న రైతులు వై. ఎల్. ఎం.- 66, వై. ఎల్. ఎం.- 17 మరియు శ్వేత వంటి రకాలను ఎన్నుకొని థైరామ్ (లేక) కాప్టాన్ 3 గ్రా./కిలో విత్తనానికి చొప్పున విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మావిడి | • పచ్చి పూత దశలో వున్న మామిడి పంటలో ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ./లీటరు (లేక) డైమీథోయేట్ 2 మి.లీ. /లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు మామిడి పంటలో తేనె మంచు పురుగులు మరియు పక్షి కన్ను తెగులు ఆశించి నష్టపరిచే అవకాశం ఉంది. నివారణగా లాంబ్డా సైహలోత్రిన్ 1 మి. లీ. + కాంటాఫ్ 2 మి. లీ. /లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. |
| టమోటా | ప్రస్తుత వాతావరణం టమాటో పంటలో ముందుగా ఆశించు ఆకు మాడు తెగులుకు అనుకూలం. నివారణగా మాంకోజెబ్ (లేదా) క్లోరోథలోనిల్ 2 గ్రా. (లేదా) ప్రోపికొనజోల్ 1 మి.లీ. లీటరు నీటికి చొ.న 15 రోజుల వ్యవధిలో రెండు లేక మూడు సార్లు పిచికారి చేసుకోవాలి. |
| ఫీల్డ్ బీన్ | • ప్రస్తుత వాతావరణం చిక్కుడు జాతి పంటలలో పేను బంక ఆశించడానికి అనుకూలం. నివారణగా డైమీథోయేట్ 2 మి.లీ. (లేక) అసిఫేట్ 1.5 గ్రా./ లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |

## కోళ్లు ప్రత్యేక సలహా:

| కోళ్లు | కోళ్లు ప్రత్యేక సలహా |
|---|---|
| చికెన్ | • ప్రస్తుతం రాత్రి ఉష్ణోగ్రతలు రోజు రోజుకు తగ్గుతూ ఉన్నందున కోళ్ళ షెడ్లలో సాధారణ ఉష్ణోగ్రతలు ఉండేలా ఇన్ఫ్రా రెడ్ బల్బులు గాని కృత్రిమ ఇంకుబేటర్ల ద్వారా గాని సాధారణ ఉష్ణోగ్రతలను ఉండేలా చూసి కోళ్ళ షెడ్లలో సరైన గాలి, వెలుతురు సోకేలా చర్యలు తీసుకోవాలి. |